
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
గురువారం 25 సెప్టెంబర్ 2025 7 పేజీలు





# పంచాయతీ కార్యదర్శులకు పండుగ కష్టాలు






- రెండేళ్ళుగా పెసల్లేవ్
- మల్టీ పర్పస్ కార్మికులకు జీతాల్లేవ్
- ప్రశ్నిస్తే ఉద్యోగం ఉంటదో ఊడ్తదో
- బతుకమ్మ ఎర్పాట్లకు నిధులు ఎట్లా..?

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

గత రెండేళ్లుగా గ్రామపంచాయతీల నిర్వహణ, పండగలు, పలు కార్యక్రమాల కోసం అప్పులు చేయడంతో పాటుగా సొంత డబ్బులు వెచ్చించిన పంచాయతీ కార్యదర్శులకు ఈ ఏడాది బతుకమ్మ, దసరా పండుగ పూట కష్టాలు ఎదురయ్యాయి. బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు వీధిలైట్లు అమర్చడం, చెరువుల వద్ద మొరం పోసి చదును చేయడం, డీజే ఏర్పాట్లు వంటి పనులకు వేల నుండి మొదలు లక్ష వరకు ఖర్చవుతుంది. అయితే రెండేళ్లుగా గ్రామ పంచాయతీలకు నిధులు రాకపోవడంతో కార్యదర్శుల భుజాలపై అధిక భారం మోపినట్లైంది. 2లో

## కోటి మంది మహిళలను కోటేశ్వర్లుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయా
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే భూపతి రెడ్డి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ డివిజన్ ఒకటి ఖానాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి శంకుస్థాపన చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. బుధవారం రోజు ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో (మిగతా 2లో)



## బస్తీ దవఖానలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

బస్తీ దవాఖాన ద్వారా నాణ్యమైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. చంద్రశేఖర్‌తో కలిసి కామారెడ్డి పట్టణంలోని హరిజనవాడ బస్తీ దవాఖానను సందర్శించి బస్తీ దవాఖానాలో అందిస్తున్న వైద్య సేవలను (మిగతా 2లో)



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సుదీర్ఘ సమీక్ష 2లో

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



# పంచాయతీ కార్యదర్శులకు పండుగ కష్టాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇప్పటికే కోన్ని గ్రామాల్లో నెలలు తరబడి వీధి దీపాలు వెలగడం లేదు. వర్షాల కారణంగా అడుగడుగునా నీటి గుంతలు ఏర్పడ్డాయి. కోన్ని గ్రామాల్లో దాతల సాయంతో వీధిదిపాలు వెలిగే పరిస్థితులు ఏర్పడడంతో ప్రజాపాలన పై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, చెత్త సేకరణ, డ్రైనేజీల నిర్వహణ, కాలుష్య నియంత్రణ వంటి అన్ని రకాల విధులను నిర్విరామంగా నిర్వర్తిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ లకు రెండు నెలలు గడుస్తున్న జీతాలు రాకపోవడంతో పండుగ పూట పస్తులు ఉండటమేనా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని ఆర్థిక సమస్యల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదన కూడ ప్రభుత్వానికి చెప్పుకోలిని స్థితిలో వున్నారు. మా గోడు వినే వారె లేరా..? నిధులు లేకుండా విధులు ఎలా..? అని అడగాలంటే ఉద్యోగం ఉంటదో ఊడ్తదో అన్న భయంతో కక్కలేక మింగలేక నానాతంటాలు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడ్డాక ఎంతో ఘనంగా జరుపుకున్న బతుకమ్మ పండుగ ఈ ఏడాది ఆరంభంలోనే చిమ్మచీకట్లో బతుకమ్మ ఆడే పరిస్థితి ఏర్పడటంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగకు గ్రామపంచాయతిలకు నిధులు కేటాయించాలని కార్యదర్శులు, మల్టీ పర్పస్ వర్కర్లు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. లక్ష్యసాధనకు కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జక్రాన్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఎంపీడీఓ, ఎంపీఓ, హౌసింగ్ ఏ.ఈ, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. మండలంలోని ఒక్కో గ్రామం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి తదితర వివరాలను కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న గ్రామ కార్యదర్శులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. ఈ తరహా వైఖరిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తు చేసుకున్న వారికే, అర్హతను పరిశీలించి ఇళ్లను మంజూరు చేశామని కలెక్టర్ గుర్తు చేశారు. అలాంటప్పుడు ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించడానికి ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. దసరా పండుగ లోపు అన్ని ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ఆయా నిర్మాణ దశలను బట్టి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలలో బిల్లులు జమ చేస్తున్నామని గుర్తు చేశారు. ఇంటి నిర్మాణానికి సుముఖంగా లేని లబ్దిదారుల నుండి ఇదివరకే లిఖిత పూర్వకంగా లేఖలు తీసుకుని, వారి స్థానంలో అర్హులైన ఇతర లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా చూడాలని, ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బిల్లుల చెల్లింపులలో సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు లబ్ధిదారుల వివరాలు ఆధార్ కార్డు వివరాలతో సరిపోలి ఉన్నాయా అన్నది పరిశీలించుకోవాలని, ఎవైనా తేడాలు ఉంటే ఆధార్ అప్డేషన్ చేయించాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సాంకేతిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తేగా, అప్పటికప్పుడే కలెక్టర్ రాష్ట్ర హౌసింగ్ ప్రధాన కార్యాలయం అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యలను పరిష్కరింపజేశారు. దసరా పండుగ తరువాత తాను ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై మళ్ళీ సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. సమీక్షలో జక్రాన్పల్లి ఎంపీడీఓ సతీష్, ఎంపీఓ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు

**- సన్నాహక సమావేశంలో కలెక్టర్ దిశానిర్దేశం - మోడల్ కొనుగోలు కేంద్రాలను నెలకొల్పాలని అధికారులకు ఆదేశం**

**- అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరిక**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి 02**

ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిలర్లు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. 2025-2026 వానాకాలం సీజన్ వరి ధాన్యం సేకరణకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలోని కాన్ఫరెన్సు హాల్‌లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ బుధవారం సంబంధిత శాఖల అధికారు లతో, ఐకేపీ మహిళా సంఘాల ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే నెల అక్టోబర్ నెలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తేనున్న నేపథ్యంలో, ముందస్తుగానే అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులను నష్టపర్చే చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అక్రమాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని కలెక్టర్ స్పష్టమైన హెచ్చరికలు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో 663 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు నెలకొల్పుతామని అన్నా రు. జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ధాన్యం దిగుబడులు చేతికందే సమయానికి




కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొను గోలు కేంద్రాలకు తీసుకువచ్చి, పూర్తిస్థాయి మద్దతు ధర పొందేలా విస్తృత అవగాహన కల్పిం చాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు ప్రభుత్వం బోనస్ అందిస్తోందని గుర్తు చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మోడల్ పోలింగ్ కేంద్రాల తరహాలోనే ఈసారి జిల్లాలో ప్రయోగాత్మకంగా మోడల్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కేంద్రాలలో తాగునీరు, షామియానా, కుర్చీలు వంటి వసతులతో పాటు రైతులను ఆకట్టుకునే విధంగా ప్రత్యేక ఆకర్షణతో కేంద్రాలను అన్ని హంగులతో తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి కేంద్రంలోనూ సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ప్రక్రియ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. వర్ష సూచనలపై వాతావరణ శాఖ ముందస్తు గానే అందించే సమాచారాన్ని ఈసారి కొనుగోలు కేంద్రాలలో కూడా తెలుసుకునే వెసులుబాటు కల్పిస్తున్నారని, ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ అప్రమత్తం చేయాలన్నారు. తద్వారా ధాన్యం వర్షానికి తడిచిపోకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు వీలుంటుందని అన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, ఆభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిణి గంగూబాయి, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రావు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, సహకార సంఘాల సీ.ఈ.ఓలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బస్తీ దవఖానలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజి తరువాయి)

పర్యవేక్షించారు. వైద్యులు మరియు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి వైద్యులు మరియు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. బస్తి దావఖానకు వచ్చినటువంటి రోగులను బస్తీ దావకానాలో అందుతున్నటు వంటి సేవలను అడిగి తెలుసుకుని వారికి బస్తీ దవాఖాన యొక్క ప్రాధాన్యతను వివరించి ఎలాంటి వైద్యసేవలు అవసరమైన తక్షణమే బస్తీ దవాఖానను సంప్రదించి వైద్య సేవలు పొందాలని సూచించారు. అలాగే అధిక వర్షాల వలన సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రితో పాటు ఆసుపత్రి పరిసరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బస్తీ దవఖానకు పక్కన నిర్మిస్తున్న బాలసదనం భవన నిర్మాణం పరిశీలించి నాణ్యతగా, వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యేలా పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి తాహసిల్దార్ జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## కోటి మంది మహిళలను కోటేశ్వర్లుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్మణ్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని, మహిళల కోసం ఇందిరమ్మ ఇండ్లు, ఉచితం బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, సోలార్ ప్లాంట్ లు,డ్వాక్రా గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలను ఇస్తున్నామని, ఇందిరాస్ మహిళా శక్తి ద్వారా రుణాలు ఇచ్చి బస్సులు కొని ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని అన్నారు. అలాగే సోలార్ ప్లాంట్ లను పెట్టుకుని విద్యుత్ ను ప్రభుత్వానికి అద్దెకు ఇవ్వాలని, ప్రభుత్వమే మహిళలకు డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలో ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వంటి సంక్షేమ పథకాలు ఇస్తున్నారా అని ప్రజలు బిజెపి వారిని ఒకసారి ప్రశ్నించంచాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు.గత ప్రభుత్వం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడు సంవత్సరాలకే కూలిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులన్ని ఇప్పటివరకు ఎటువంటి సమస్య లేకుండా ఉన్నాయని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి అన్నారు. కెసిఆర్ కుటుంబంలో ఆస్తి గొడవలు జరుగుతున్నాయని, ప్రజలు టిఆర్ఎస్ పార్టీని నమ్మొద్దని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఖానాపూర్ గ్రామానికి 12 కోట్ల నిధులను కేటాయించి, రోడ్లు, అంగన్వాడి భవన్, మహిళా భవన్, వంటివి కట్టించామని అన్నారు. ప్రస్తుతం ఖానాపూర్ కాలూర్ గ్రామాలకు కలిపి 86 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంగోపాల్, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఖానాపూర్ డివిజన్ అధ్యక్షులు కోర్వ రాజేందర్, మాజీ కార్పొరేటర్ కోర్వ గంగాధర్, ఎ ఏం సి డైరెక్టర్లు బాగా రెడ్డి, రాజలింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, సీనియర్ నాయకులు బాగా రెడ్డి, అగ్గు భోజన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గానికి ప్రత్యేక ప్యాకేజి కింద నిధులు ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగిందన్నారు.జుక్కల్ నియోజకవర్గాన్ని సందర్శించేందుకు రావాలని ఎమ్మెల్యే కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.ఈ భేటీలో ఆయనతోపాటు నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వినియోదారులకు కొత్త ఆప్ సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ పనులు సులభం

## - ఎస్ ఈ శ్రవణ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో భాగంగా సాంకేతిక పరంగా వినియోగదారులకు సౌకర్యంగా ఉండే విధంగా టి జి న్ పీ డీ సీ. ఎల్ యాప్ ను రూపొందించడం జరిగిందని విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రవణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 20 ఫీచర్లతో టి జి ఎన్ పి డి సి ఎల్ యాప్ ఉందని కామారెడ్డి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఎన్ శ్రావణ్ కుమార్ అన్నారు . మొదట వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లో ప్లేస్టోర్ లో టీ జీ ఎన్పీడీసీ ఎల్ అని టైపు చేసి డౌన్ లోడ్ చేసుకొని సేవలు పొందాలని తెలిపారు. రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్ ఎక్కడైనా ఎటువంటి సంఘటన జరిగిన ఇందులో జిపిఎస్ లోకేషన్ ద్వారా వినియోగదారుని ఫోన్ లోని కెమెరా నుండి ఆ సంఘటను ఫోటో తీసి పంపవచ్చు . తద్వారా రిపోర్ట్ నేరుగా సంబంధిత అధికారికి వెళ్తుంది. వెంటనే ఆ అధికారి స్పందించి ఆ సమస్యను పరిష్కారం చేస్తారు . కన్స్యూమర్ గ్రీవెన్సెస్ న్యూ కంప్లైంట్ వినియోగదారునికి సంబంధించిన సమస్యలను నేరుగా ఇందులో పొందుపరచవచ్చును. వారి మీటర్ నెంబర్ , సమస్య తాలూకు వివరాలు ఇందులో నమోదు చేస్తే ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుంది . విద్యుత్ కు సంబంధించిన ప్రతి అంశం పై ఫిర్యాదు చేసుకునే సౌకర్యం ఇందులో ఉందని వివరించారు. కంప్లైంట్ స్టేటస్ ఫిర్యాదు చేసిన సమస్య స్టేటస్ ను ఇందులో చూసుకునే సౌలభ్యం ఉందన్నారు . రి ఓపెన్ కంప్లైంట్ ఫిర్యాదు చేసిన సమస్య పై సంతృప్తి చెందక పోతే మరల పునరావృతం చేసుకునే **వీలుందన్నారు.సెల్ఫ్ రీడింగ్ :** ఇందులో వినియోగదారులు సెల్ఫ్ రీడింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగింది . ప్రతి నెల వారి విద్యుత్ బిల్లులను స్వయంగా సెల్ఫ్ మీటర్ రీడింగ్ చేసుకోవచ్చన్నారు .



పే బిల్స్: నెల వారి విద్యుత్ బిల్లులను వినియోగదారుల సర్వీస్ నెంబర్ నమోదు చేసుకొని చెల్లించవచ్చు . ఇది చాల సులభం , సౌకర్యవంతం , వేగవంతం , సురక్షితం . సమయం ఆదా చేసుకోవచ్చు . కేవలం రెండు నిమిషాల్లో చెల్లించవచ్చు . మారుతున్నా కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కటి డిజిటలైజేషన్ గ మారుతుంది కనుక ఇలా చెల్లింపుచేయడం శ్రేయస్కరం .**బిల్ హిస్టరీ :** వినియోగదారులు చెల్లించిన విద్యుత్ బిల్లుల చెల్లింపు గత చరిత్ర ఇందులో చూసుకోవచ్చని తద్వారా ప్రతి నెల బిల్లు ఎంత వస్తుంది పోల్చుకోవచ్చని అన్నారు . అలాగే విద్యుత్ వినియోగం ఏ నెల ఎంత పెరిగిందని చూసుకోవచ్చని తద్వారా పొదుపు చేసుకొని బిల్లు తగ్గించుకోవచ్చన్నారు .
**ఆన్ లైన్ పేమెంట్ హిస్టరీ :** ఆన్ లైన్ ద్వారా చెల్లించిన తాలూకు సమాచారం ఇందులో ఉంటుందని వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లించిన సమాచారం ఇందులో వినియోగదారులు తెలుసుకోవచ్చని తెలిపారు .
**కొత్త కనెక్షన్ తీసుకునేందుకు కావాల్సిన వివరాలు :** కొత్త కనెక్షన్ కు కావాల్సిన డాక్యుమెంట్ల వివరాలను ఇందులో పొందుపరచబడినవని తెలిపారు . ఎల్టి , హెచ్ టి సర్వీసుల కు చెల్లించవలసిన రుసుము వివరాలు ఉన్నాయని వాటికీ అనుగుణంగా చెల్లించవచ్చని పేర్కొన్నారు . అలాగే టీ జీ ఎన్పీ డీసీ ల్ ,మీ సేవ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు .
**లింక్ ఆధార్ & మొబైల్ :** వినియోగదారుల ఆధార్, మొబైల్ నంబర్లు లింక్ చేసుకోవడం వలన విద్యుత్ బిల్లుల ప్రతి సమాచారం ప్రతి నెల ఫోన్ లకు సమాచారం అందుతుందని ,అలా సమాచారం రావడం వలన వెంటనే యాప్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చని అన్నారు .
**డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్ :** వినియోగదారుల నెల వారి విద్యుత్ వినియోగం తాలూకు మీటర్ రీడింగ్ వివరాలు ఇందులో పొందుపరుస్తే బిల్లు తాలూకు పూర్తి సమాచారం వివరాలు చూపడం జరుగుతుందని చెప్పారు . **కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలి :** కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకోవడానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇందులో పొందు పరచడం జరిగిం దని, ఆ వివరాల అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు .
పేరు , లోడ్ మార్పు గురించి : విద్యుత్ మీటర్ పేరు మార్పు గురించి సవివరా లు , లోడ్ గురించి వివరాలు ఇందులో ఉన్నా యని , ఇందులోని వివరాల ప్రకారం దరఖా స్తు చేసుకోవాలని తెలిపారు . పవర్ కంజంప్షన్ గైడ్ లైన్స్ : విద్యుత్ ఉపకరణాలు ఎంత వాడితే ఎంత విద్యుత్ వినియోగం అవుతుందో ఇందులో వివరించారు.
**టారిఫ్ డీటెయిల్స్ :** విద్యుత్ వినియోగం చార్జీల వివరాలు క్యాటగిరీల వారీగా ఇందులో సవివరంగా ఉంటాయని , గృహ వినియోగదారులు , గృహేతర వినియోగ దారులు , పరిశ్రమలు తదితర వివరాలు క్యాటగిరీల వారీగా చార్జీల వివరాలు పొందుపరచడం జరిగిందని తెలిపారు . ఇలా ఇంకా చాలా రకాల సేవలు ఈ ఆప్ ద్వారా అందుబాటులో ఉంటాయని మై అకౌంట్ : మై అకౌంట్ లో వినియోగదారుల పూర్తి వివరాలు ఉంటాయని వారి మీటర్ తాలూకు వివరాలు, తదితర సమాచారం ఉంటుందని అన్నారు .
**కాంటాక్ట్ ఆజ్ :** ఇందులో 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నంబర్లు ఉంటాయని , సమస్యల పరిష్కారం కొరకు సంప్రదించి , సమస్యలను పరిష్కరించే వెసులుబాటు ఉందని అన్నారు . ఆ టోల్ ఫ్రీ నంబర్లు 18004250028, 1912 . ఫిర్యాదులు చేసుకోవచ్చని ఎస్పీ ఫిర్యాదులు చేసుకోవచ్చని ఎస్ ఈ శ్రవణ్ కుమార్ తెలిపారు.

## సొసైటీ గోదాములను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**సూర్యవేల్పూర్**



వేల్పూర్ మండలం కేంద్రంలోని అలాగే అంక్సాపూర్ సొసైటీ గోదాములను జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్ తనిఖీ చేశారు. వ్యవసాయ సహకార సంఘంల లో ఎరువుల నిల్వలను పరిశీలన చేసి పలు సూచనలను మండల వ్యవసాయ అధికారికి ఇచ్చారు.ఇప్పటి వరకు వానాకాలం 2025-26 సీజన్ కి గాను 2985.03 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని,రైతులు ఎవరు యూరియా మోతాదు కి మించి వాడకూడదని,దాని వల్ల వాతావరణం కలుషితం కావడమే కాకుండా,పంటపై పురుగుల తాకిడి ఎక్కువవుతుందని,అదే విధంగా సాగు ఖర్చు పెరిగిపోతుందని ఈ సందర్భంగా వారు తెలియజేయడం జరిగింది.అంతే కాకుండ రైతులు అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్ల యూరియా కృత్రిమ ఏర్పడే అవకాశం ఉంటుందని కావున రైతులు ఆందోళన పడకుండ అవసరం మేరకే కొనుగోలు చేయాలని సూచించడం జరిగింది.సాంప్రదాయ యూరియా కి బదులుగా నానో యూరియా వాడటం అలవాటు చేసుకోవాలని,నానో యూరియా ద్రవ రూప ఎరువు కావడం వల్ల మరియు సరాసరి ఆకులపై పిచికారి చేయడం వలన మొక్కలలో శోషణ ఎక్కువగా జరిగి దిగుబడి 8 శాతం వరకు పెరుగుతుంది అని తెలియచేయడం జరిగింది.ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి శృతి, సొసైటీ సెక్రటరీ కృష్ణ, సేల్స్ మెన్, సతీష్ ,సుభాష్ , తదితరులు ఉన్నారు.

## సి సి బెడ్ పనులు ప్రారంభం

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ మండల కేంద్రం లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సి సి బెడ్ పనులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ప్రారంభించారు. ముందుగా సి సి బెడ్ పనులకు గాను టెంకాయ కొట్టి ప్రారంభించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుప్పాల అశోక్ మాట్లాడారు. ఎస్ డి ఎఫ్ అదనపు నిధుల కింద 8.5 లక్షల రూపాయలు మంజూరి ఇప్పించిన బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ ప్రాంగణంలో సిసి బెడ్ పనులు చేపట్టడం చాలా సంతోషకరమని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ ప్రాంగణం ముందు భాగంలో మిగిలి ఉన్న స్థలంలో సి సి బెడ్ వేయడం వల్ల భక్తులకు ఎంతో సౌకర్యంగా మారనుందన్నారు. సిసి బెడ్ విషయం సునీల్ కుమార్ దృష్టికి తేగానే వెంటనే స్పందించి, నిధులు మంజూరు చేపించడంతో గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసినట్లు అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, కార్యదర్శి గోనుగుప్పుల మోహన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండు రఘు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు అందించాలి

**సూర్యభీమ్గల్**



18 సంవత్సరాలు నిండిన యువతులకు, మహిళా సంఘాలలో లేని మహిళలకు, వృద్ధులకు, వితంతువు లకు, ఒంటరి మహిళలకు బతుకమ్మ చీరలు అందించాలని సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి మహిళలందరికి చీరల పంపిణి చెయ్యాలని పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ కి వినవించడం జరిగిందనీ బాల్కొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సేపూర్ చరణ్ గౌడ్ అన్నారు.బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి బతుక మ్మ చీరలను అందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి బోజ గౌడ్ మాజీ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ వాకా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాలకు చీరల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పంపించిన పట్టు చీరలను బుధవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండప నిర్వాహ కులకు పట్టు చీరను అందజేశారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దుర్గామాతకు పట్టుచీరను బహుకరించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ అధ్యక్షుడు సింగిరెడ్డి విలాస్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, బిజెపి నాయకులు, గ్రామ పెద్దలు,ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రామన్నపేటలో సత్యశోధక్ దినోత్సవం

**సూర్య వేల్పూర్**



రామన్నపేట గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సత్యశోదక్ సమాజ్ 152 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పూలే సావిత్రమ్మ ఆదర్శ దంపతులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1873 లో బ్రాహ్మణులకు వ్యతిరేకంగా ఏర్పాటు చేయబడ్డదే సత్య శోదక్ అని అన్నారు. ఇది ఏర్పాటు వల్ల భారతదేశంలోసమానత్వ విప్లవం వచ్చిందని ఈ ఆదర్శ దంపతుల పోరాటం త్యాగం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్, ఉపాధ్యక్షులు బి దిలీప్, అవినాష్, ప్రధాన సలహాదారులు మురళి, సుజిత్, బీసీ సంఘం నాయకుడు దేవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య.బీర్కూర్.**




బీర్కూర్ మండల ఎస్సై మహేందర్ ని బుధవారం స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టడముతో ఎస్సైని కలవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, మాజీ ఎంపీటీసీ సందీప్, నాయకులు శంకర్, శశికాంత్, బసవరాజ్, ఆవారి గంగారం, తదితరులు ఉన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ రైతుకు సన్మానం

**సూర్య.బీర్కూర్.**

బోధన్ కమ్మ సంఘం లో జరిగినటు వంటి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ రైతుల సన్మాన కార్యక్రమంలో బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన పెద్ది నర్సారెడ్డి ఉత్తమ రైతుగా ఎంపికవడముతో సన్మానం చేయడం జరిగిందని బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాలే రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ యువత వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులతో పంటలు పండిస్తున్నారని, దేశంలో రైతులు కష్టపడితేనే ప్రతి ఒక్కరు సంతోషంగా ఉంటారని ఆయన తెలిపారు.ఆయన వెంట లయన్స్ మేకల విట్టల్, కిషోర్, సంతోష్, సాయికృష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

# పోషణ మాసంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు

**- చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం - సిడిపిఓ స్వరూప రాణి -అసిస్టెంట్ సిడిపిఓ ప్రసన్న**

**సూర్య ఎల్లారెడ్డి 01**

ఆరోగ్యవంతమైన బిడ్డల కోసమే ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటుచేసి గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు ఎల్లారెడ్డి సిడిపిఓ స్వరూప రాణి తెలిపారు బుధవారం ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలో వ్యర్థక సంఘభవనంలో ఎల్లారెడ్డి మండలంలోని అన్ని అంగన్వాడి సెంటర్లకు సంబంధించిన గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు పోషణ మాసం లో భాగంగా ఈ సామూహిక సీమంతాలను సిడిపిఓ స్వరూప రాణి పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఎల్లారెడ్డి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ మాసం లో భాగంగా గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు సామూహిక సీమంతాలు సిడిపిఓ స్వరూప రాణి చేతుల మీదుగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు



,సామూహిక సీమంతాలతో గర్భిణులకు.చీర, సారె, పూలు,పండ్లతో సీమంతాలు నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఇలా శ్రీమంతాలు చేయడం వలన గర్భిణులు ఆనందంతో ఉంటారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీ, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా తీసుకోవాలని సిడిపిఓ స్వరూప రాణి అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని అన్ని అంగాన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసంలోని సీమంతాలు, అన్నప్రాసన వేడుకలను నిర్వహిస్తున్నామని అక్టోబర్ నెల వరకు ఈ కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. గర్భిణులకు, చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు పరిసరాలలో దొరికే తాజా ఆకుకూరలు కాయగూరలు తినాలని పోషక విలువలు కలిగిన ఆహారం ప్రతిరోజు తీసుకోవాలని తెలిపారు గర్భిణీ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డ పుట్టిన రెండవ సంవత్సరం లోపు 1000 రోజులు గోల్డెన్ డేస్ గురించి వివరించారు గర్భిణులు తీసుకుని ఆహారంలో రక్తహీనత పెరుగుదలకు పర్యవేక్షణ అనుబంధ పోషక పదార్థాలు ఉండేలా చూడాలన్నారు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుం దని సూచించారు .అనంతరం అసిస్టెంట్ సిడిపిఓ ప్రసన్న మాట్లాడుతూ గర్భిణులు బాలింతలు చిన్నారులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహార పదార్థాలను వినియోగించుకోవాలని కోరారు ఈ సామూహిక సీమంతాలకు వచ్చిన గర్భిణులకు బాలింతలకు తల్లులకు అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేశామని ఈ కార్యక్ర మంలో అన్నిరకాల పోషకాహార పదార్థాలతో ఐసీడీఎస్ సింబల్ ఆకర్షణగా నిలిచింది అని ఆనందం వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో సూపర్వైజర్ హారతి, లత, ఈశ్వరి, భారతి, వినోదిని తోపాటు ఎల్లారెడ్డి మండలంలోని, అంగన్వాడి టీచర్లు, గర్భిణులు, బాలింతలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు







## డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో..." ఎన్ఎస్ఎస్ డే "

**సూర్య కామారెడ్డి టౌన్**




స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నేడు ఘనంగా ఎన్ఎస్ఎస్ దేను నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పాల్గొని ఎన్ఎస్ఎస్ నాట్ మీ, బట్ యు అనే నినాదాన్ని బలంగా వినిపించారు, మరియు దాని ప్రాముఖ్య తను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా కళాశా ల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అనేది “ నాకోసం కాదు నీకోసం “ సేవా కార్యక్రమం అని ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ లో పాల్గొని సమాజానికి సేవ చేయడంలో ముం దుండాలని పేర్కొన్నారు %చీటా% లో భాగంగా ఈరోజు విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ కలిసి ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి గారు Deanనవీన్ కుమార్ గారు, ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, ప్రోగ్రాం ఆఫీసర్స్ లింగం, నర్సారెడ్డి ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణాలను సకాలంలో చెల్లించాలి

**సూర్య- బిక్కనూర్**



మహిళా సమైక్య ఆధ్వర్యంలో సభ్యులు తీసుకున్న శ్రీనిధి రుణాలను సకాలంలో చెల్లించాలని, ఐకెపి ఎపిఎం సాయిలు సూచించారు. బుధవారం మండలం లోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని తెలం గాణ గ్రామీణ బ్యాంకు లో మహిళా సమైక్య సభ్యులకు అవగాహన కల్పిం చారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పెద్ద ఎత్తున రుణాలను ఐకెపి ద్వారా అందించడం జరుగు తుందని, రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని సక్రమంగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, సి సి లు బాలచంద్రం, ప్రమోద్ రెడ్డి, వివోఎలు, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో
# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కామారెడ్డి టౌన్**



స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశా లలో బుధవారం రోజున ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా DWO ప్రమీల గారు, ప్రత్యేక అతిథిగా TU నుండి డాఎం లలిత గారు విచ్చేశారు. కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఈ బతుకమ్మ సంబరాలు బతుకమ్మ యొక్క విశిష్టతను పూల యొక్క గొప్పత నాన్ని తెలుపుతాయని, ప్రకృతి ని ఆరాధించు గొప్ప పండుగ ఈ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకమైనదని ప్రతి ఆడపడుచు ఈ పండుగను భక్తి భావాలతో మరియు శ్రద్ధాసక్తులతో జరుపుతారని ఈ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శన మని పేర్కొన్నారు. అతిథులు, కళాశాల బతుకమ్మ సంబరాలకు వారిని ఆహ్వానించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అతిథులు కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి గారు, డీన్ నవీన్ కుమార్, ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, శంకర్, వైస్ ప్రిన్సిపల్స్ ప్రభాకర్, బాలు మహేంద్ర, రవి, శ్రీధర్, శ్రీవాణి, మీనాబాయి, మహిళా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్లం విద్యార్థి యాసీన్కి మెడికల్ సీటు

**సూర్య పిట్లం**



పిట్లంకు చెందిన సయ్యద్ కలీం కుమారుడు సయ్యద్ యాసీన్ ప్రతిష్టాత్మక నీట్ పరీక్షల్లో 464 మార్కులు సాధించి మెడికల్ సీటు సాధించాడు. రాష్ట్రస్థాయిలో 1,396వ ర్యాంక్ సాధించిన యాసీన్కు కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు కేటాయించబడింది. చిన్నతనం నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ వచ్చిన యాసీన్, డాక్టర్ కావాలన్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి కఠినంగా శ్రమించాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

## లయన్స్ ఆధ్వర్యంలో ఆదర్శ రైతుల ఘన సన్మానం

**సూర్య బాన్సువాడ రూరల్.**



బోధన్ మంజీర (కమ్మసంగం) ఫంక్షన్ ల్ హాల్లో బుధవారం లయన్స్ ఇంట ర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320డి ఆధ్వర్యంలో ఆదర్శ రైతుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు ముఖ్య అతి థులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు అనేది దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతు కష్టమే సమాజానికి అన్నం పెట్టే శక్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.సమాజ అభివృద్ధిలో రైతుల పాత్ర అమోఘమని, వారికి గౌరవం ఇవ్వడం ద్వారా యువతలో వ్యవసాయంపై మరింత ఆసక్తి కలుగుతుందని తెలియజేశారు.కార్యక్రమంలో వివిధ లయన్స్ క్లబ్స్ తరఫున ఎంపికైన రైతులను “ఆదర్శ రైతులు”గా గుర్తించి సన్మానిం చారు. అందులో భాగంగా బాన్సువాడ లయన్స్ క్లబ్ తరఫున దేశాయిపేట్ గ్రామానికి చెందిన జంగం బసప్పని ఆదర్శ రైతుగా ఎంపిక చేసి ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా బాన్సువాడ క్లబ్ అధ్యక్షులు బెజగం వెంకటరమణ మాట్లాడు తూ, బసప్ప నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచారని అభిప్రాయపడ్డా రు.కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ ఎం.ఖలీద్ మాజీ ఎంపీపీ లయన్ బునేకర్ ప్రకాష్ ,లయన్స్ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## రైతు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**సూర్య వేల్పూర్**



రైతులు ఆరుగాలం శ్రమించి పండిం చిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా రైతు నాయకులు మిట్టపల్లి మహిపాల్ డిమాండ్ చేశారు. కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో దళారులకు1900 రూపాయలకు క్వింటాల్ అమ్మడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభు త్వం వెంటనే స్పందించి మార్క్ఫెడ్ ద్వారా లేదా డీసీఎంఎస్ లేదా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవ త్సరాలు రైతు పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి 2600 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించి రైతుల ను ఆదుకుందని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం రైతులపై దృష్టి సారించకుండా రైతులకు ఇబ్బంది చేయడం బాధాకరమైన విషయమని అన్నారు. అకాల వర్షాల వల్ల మక్కలు పూర్తిగా తడిసిపోయి రైతులు అల్లాడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా దృష్టి సారించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిఆర్ఎస్ హయంలో రైతుకు ఎలాంటి సమస్య ఎదురు కాలేవని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల యూరియా కొరత అలాగే పండిన పంటను కొనుగోలుచేయకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా రైతులు పండించిన మక్కలను ప్రభుత్వం కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన అన్నారు.

## చీటింగ్ కేసులో నిందితులు అరెస్ట్

**- అనుమతులు లేని కంపెనీల పేరిట ప్రజలను మోసం చేస్తున్న ముఠా**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



అనుమతులు లేని కంపెనీల పేరుతో అమాయక ప్రజల నుంచి ఫిక్స్డ్ డిపాజిట్ల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు క్రైం బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర చారి పేర్కొన్నారు. సీసీఎస్ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2022లో డ్రీమ్ ఎవర్ గ్రీన్ కంపెనీ పేరుతో నగరంలోని హష్మీ కాలనీకి చెందిన మొయిజ్ ఖాన్ (32) ఓ సంస్థను కొంతమంది మిత్రులతో కలిసి ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేశారు.అత్యధికంగా వడ్డీని ఇప్పిస్తామంటూ డిపాజిట్లను భారీమొత్తంలో స్వీకరించారు.వీరిచేతిలో మోసపోయిన ఇందల్వాయికి చెందిన ఉపాధ్యాయు డు హాకీం ఇందల్వాయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా 2022 నుంచి ఇప్పటివరకు సుమారు 125 మందిని చీట్ చేసి వారి వద్ద నుంచి డిపాజిట్లు స్వీకరించారు. దేశవ్యాప్తంగా రూ.8.50 కోట్ల వసూలు చేశారు.

# జుక్కల్ నియోజకవర్గం లో పర్యటించిన శాస్త్రవేత్తల బృందం

**సూర్య, నిజాంసాగర్**

సోయా, పప్పు దినుసుల ప్రోసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం శాస్త్రవేత్తల బృందం బుధ వారం జుక్కల్ నియోజకవర్గం లో పర్యటించింది. జుక్కల్ నియోజకవర్గంలో సోయా విత్తనాల సాగు తోపాటు పప్పు దినుసుల సాగు అధికంగా సాగు చేస్తారు. పంటల సాగును దృష్టిలో పెట్టుకొని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు జుక్కల్ నియోజకవర్గంలో సోయా విత్తనాల ప్రాసెసింగ్ యూనిట్, పప్పు దినుసుల ప్రాసె సింగ్ యూనిట్ లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ముందు నుంచి గట్టిగా ప్రయత్నాలు చేశారు. ఎమ్మెల్యే కృషి మేరకు బుధవారం జుక్కల్, మద్నూర్ మండలాల్లో సోయా విత్తన ప్రాసెసింగ్ యూనిట్ తో పాటు, పప్పు దినుసుల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కు పరిస్థితు లను పరిశీలించేందుకు ఇక్రిశాట్ నుంచి



శాస్త్రవేత్తల బృందం తో పాటు జిల్లాకు చెందిన డీఆర్డీఏ అధికారుల బృందం సభ్యులు జుక్కల్, మద్నూర్ మండలాల్లో పర్యటించారు. ఇక్రిశాట్ శాస్త్రవేత్తల బృందం సభ్యులు సీనియర్ ఆఫీసర్ తమిర్ సెల్వి, అసిస్టెంట్ మేనేజర్ మిస్ ప్రియాంక, రీసెర్చ్ అసోసియేషన్ టీం మేనేజర్ రాజశేఖర్ బృందంలోని సభ్యులు సురేష్ కుమార్ గంగారం తదితరుల బృందం జుక్కల్, మద్నూర్ మండలాల్లో నీ పలు గోదాములను పరిశీలించారు. ప్రతి సంవత్సరం రైతులు సోయా పంటతో పాటు పప్పు దినుసులు పండించిన తర్వాత వాటిని విక్రయించేందుకు నానా రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుల ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే జుక్కల్ నియోజకవర్గంలో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే ఇబ్బందులు దూరం అవడంతో పాటు, స్థానికులకు ఉపాధితో పాటు మార్కెటింగ్ సౌకర్యం అన్ని రకాలుగా ఇబ్బందులు దూరమ వుతున్న దృష్టితో ఈ ప్రాంతంలో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# డయల్ 100 ను దుర్వినియోగం చేసిన వ్యక్తి అరెస్టు

**- డయల్ 100 ను అత్యవసర సమయంలో సంప్రదించాలి**

**సూర్య, బాల్కొండ**



డయల్ 100 కు కాల్ చేసి పోలీసుల సమయాన్ని వృధా చేసిన మహమ్మద్ షౌకత్ అలీ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు బాల్కొండ ఎస్ఐ కే. శైలేందర్ బుధవారం వెల్లడించారు. ఎస్ఐ కే. శైలేందర్ తెలిపిన వివరాలు ప్రకారం బాల్కొండ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో డయల్ 100 కు ఫోన్ చేసి మిస్ యూస్ న్యూసెన్స్ చేసి పోలీసుల సమయాన్ని వృధా చేసిన షౌకత్ అలీ పై కేసు నమోదు చేసి ఆ వ్యక్తిని ఆర్మూర్ కోర్టు లో హాజరు పరచగా ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ మూడు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. డయల్ 100 ను ప్రజలు అత్యవసర నిమిత్తం ఏర్పాటుచేసిన సదుపాయం కాబట్టి ఇబ్బందుల్లో ఉన్నవారు సహాయం కోసం ఈ డయల్ 100 నెంబర్ సంప్రదిస్తే పోలీసులు తక్షణమే సంప్రదిస్తారని, ఇలాంటి సదుపాయాన్ని ఎవరైనా దుర్వినియోగం చేస్తే వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ శైలేందర్ హెచ్చరించారు,పోలీస్ సిబ్బంది వున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

**- పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్.**

**- మారెడ్డి రజిత వెంకట్రాంరెడ్డి,**

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మారెడ్డి రజిత వెంకట్రాం రెడ్డి,హాజరయ్యారు. విద్యార్థినులతో కలిసి ఆమె బతుకమ్మ ఆటలాడారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతు కమ్మలను పేర్చారు. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. నృత్యాలు చేశారు. దీంతో కళాశాల ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందన్నారు. ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అని,మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని ఆమె కోరారు. కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాల వేడుకల నిర్వహణపై విద్యార్థులను ఆమె అభినందించారు.ఈ వేడుకల్లో కళాశాల ఇంచార్జ్ రాజశేఖర్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ ఠాగూర్, ఇమామ్, సంతోష్, కళాశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల విద్యాభ్యాసానికి పెద్ద పీట

**సూర్య, నసురుల్లాబాద్**



గిరిజన బాలికల విద్యా అభ్యాసానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయి స్తోందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులో నూతనంగా నిర్మించిన గిరిజన బాలికల ఇంటర్, డిగ్రీ వసతి గృహాన్ని ఆయన బుధవారం రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజుతోకలిసిప్రారంభించారఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లా డుతూదూర ప్రాంతాల నుంచి చదువు కోసం బాన్సువాడకు వచ్చే గిరిజన బాలికలకు సరైన వసతి లేక ఇబ్బందులు ఎదురవు తున్నాయని,ఈ వసతి గృహ నిర్మాణంతో సమస్యలు తీరనున్నాయని తెలిపారు.అనంతరం బాన్సు వాడ ,నసురు ల్లాబాద్ మండల బంజారా నాయకులు ఏర్పాటు చేసిన భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని జగదంబా మాత, సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అధికారి సతీష్, బీర్కూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు దుర్గం శ్యామల, మాజీ ఎంపీపీ విటల్, బద్యా నాయక్, మోహన్ నాయక్, బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ డ్రాలో పాల్గొనాలి

**-ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్**

**సూర్య, కామారెడ్డి జిల్లాప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో దసరా పండగ సందర్భంగా ప్రయాణికుల కోసం ప్రత్యేక లక్కీ డ్రా స్కీమ్ ను ప్రకటించింది. సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 6 వరకు సెమి-డీలక్స్, డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి, నాన్ స్టాప్ అన్ని బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులు లక్కీ డ్రా కి అర్హులని కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ తెలిపారు. ప్రయాణికులు తమ బస్ టికెట్ల వెనుకలా పేరు చిరునామా ఫోన్ నెంబర్ రాసి ఆ టికెట్లను బస్సు స్టేషన్ లో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్ లలో వేయవలసి ఉంటుందని తెలిపారు సేకరించిన అన్ని టిక్కెట్లలో 2025 అక్టోబర్ 8న సాయంత్రం 04:00 గంటలకు నిజామాబాద్ రీజియన్ లో లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహించబడుతుందని రీజియన్ నుండి ముగ్గురు విజేతలు ఎంపిక చేయబడతారని గెలుపొందిన వారికి నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి 25,000, రెండవ బహుమతి 15,000, మూడవ బహుమతి 10,000 అందజేయబడతాయని ఈ సందర్భంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి బస్సులలో ప్రయాణికులు దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి లక్కీ డ్రా స్కీమ్ లో పాల్గొనవల సిందిగా కామారెడ్డి డిపో మేనేజర్ దినేష్ కుమార్ కోరారు.

## వర్గ పోరాటాల ద్వారానే కులాల నిర్మూలన

**సూర్య, బోధన్**

మన దేశంలో శ్రామిక ప్రజలను దోపిడీ చేస్తున్న పెట్టుబడి దారీ వ్యవస్థ నిర్మూలనకై జరిగే వర్గ పోరాటాల ద్వారానే కులాల నిర్మూలన జరుగుతు ందని సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహా య కార్యదర్శి బి. మల్లేష్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే కుల వ్యవస్థకు వ్యతిరేకంగానూ, దాని నిర్మూలనా లక్ష్యం గానూ సత్యశోధక్ సంస్థను ఏర్పాటు చేసి 152 సంవత్సరాల సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సెప్టెంబర్ 24 నుండి 30 వరకు ఆచరణాత్మక కార్యక్రమాలను చేపడుతూ సభలు, సమావేశాలు జరపాలని ఇచ్చిన పిలుపులో భాగంగా బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాకాసిపేట్లో కుల నిర్మూలన ప్రచార సదస్సును నిర్వహించారు. సదస్సులో పట్టణ నాయకులు ఇర్షద్ అధ్యక్షత వహించగా పట్టణ నాయకులు జి సీతారాం, బీపాషా బేగం ప్రసంగించారు. కార్యక్రమ ంలో టి లాలయ్య, అంజాద్, ఇంద్ర, సవిత,రేవతి, సంధ్య, రేణుక,లావణ్య, మంజుల, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు

**సూర్య,భీమ్‌గల్**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూడో రోజు అమ్మవారు భక్తులకు అన్నపూర్ణ దేవి అవతారం లో దర్శనం ఇచ్చారు. అమ్మవారిని అన్నపూ ర్ణ దేవి రూపంలో భక్తులు అలంకరి ంచారు. సకల ప్రాణి కోటికి జీవన దారం అన్నం. అందుకే అన్నం పరబ్ర హ్మ స్వరూపం అంటారు. అందుకే ఈ రూపంలో అమ్మవారు అన్నపాత్ర ను ధరించి భక్తులకు దర్శనం ఇస్తారు. ఆది బిక్షువు అయిన ఈశ్వరుడికే బిక్ష పెట్టిన దేవత అన్నపూర్ణ దేవి. అమ్మ వారిని ధ్యానిస్తే మేధాశక్తి, ఐశ్వర్యం, బుద్ధి, సంపద అమ్మవారు అనుగ్రహి స్తారు. సర్వలోకాల పోషకురాలు అమ్మ బుద్ధి, జ్ఞానా లను ప్రసాదిస్తుంది. అన్నపూర్ణ దేవిని రంగు రంగుల పుష్పలతో అలంకరణ చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో అమ్మవారికి అర్చకులు నంబి మహేష్ గురూజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అన్నపూర్ణ దేవి అవతారం లో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు.

## స్వస్త్ నారి - సశక్త్ పరివార్ అభియాన్ ను తనిఖీ చేసిన డిఎంహెచ్ వో

**సూర్య, మాక్లూర్**



అలూర్ మండలం కల్లెడ గ్రామంలో స్వస్త్ నారి - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ కుమార్ తెలిపారు.91 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్ర మాన్ని నిజామాబాద్ డిఎంహెచ్ వో రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సందీప్ రెడ్డి, అప్తోమెట్రిస్ట్ రాజ్ కుమార్ వైద్య సేవలు అందించారు.33 మంది మహిళలకు రక్త పరీక్షలు నిర్వహిం చారు.కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ప్రవీణ్ రెడ్డి,నర్సింగ్ ఆఫీసర్ పద్మ,ఫార్మసీ ఆఫీసర్ నారాయ ణ,సూపర్వైజర్ ప్రభాకర్, సుమతి,ల్యాబ్ టెక్నీషియన్ భాగ్యలక్ష్మి,పాల్గొన్నారు.

## కామారెడ్డి లో కుక్కల బెడద

**సూర్య, కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో దేవునిపల్లి పదో వార్డులో గల బెడద తీవ్రంగా ఉందని చిన్నపిల్లలు పెద్దలు తేడా లేకుండా కుక్కలు కరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు ఇంటికి వెళ్లాలన్నా రోడ్డుపై నడవాలన్నా భయం భయంగా ఉందని సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను నాయకులను ప్రజలు కోరడం జరిగింది.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను సన్మానించి న్యాయవాదులు

**సూర్య, ఇందూర్**



నిజామాబాద్ జిల్లా ఎస్ సీ ఎస్ టి కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఇటీవల నియమితులై బాధ్యత చేపట్టిన ఆర్ దయాకర్ గౌడ్ ను న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూల మొక్కలు అందజేసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా న్యాయ వాది పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని కోరా రు కార్యక్రమంలో పరిషత్ న్యాయవాదులు పడిగెల వెంకటేశ్వర్ ఎన్ఎస్ చౌదరి వెంకటేష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ**

## డైరెక్టర్ ను కలిసిన గఫూర్ శిక్షక్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కొత్తగా నియమిత మైన తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి నీ రవీంద్రభారతి లో మర్యాద పూర్వకం గా కవి రచయిత గఫూర్ శిక్షక్ కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలు వా తో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భం గా ధైర్య కవచం పుస్తకాన్ని అందించా రు.అనంతరం తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యం లో నిర్వహించిన కవి సమ్మేళనం లో పాల్గొని కవిత ను వినిపించారు. ఈ కార్యక్రమంలో కవులు రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# భాష రాకున్నా భావాలతో సంభాషణ భళా

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవం సంద ర్భంగా డెఫ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిజామాబాదు వారు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీస్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తు... వ్యక్తుల మధ్య సంభాషణకు భాష అవస రం. అలాంటి భాషను వినాలేని, మాట్లాడలేని బధిరులకు సమాచారాన్ని అర్థమయ్యే రీతిలో అందించేందుకు ఆవిర్భవించిందే సంకేత భాష విధానం అన్నారు. బాడీ లాంగ్వేజ్, శరీర కదలికలు, కనుబొమ్మలను కదపడం, ముఖ కవళికల ద్వారా ఎదుటి వ్యక్తితో సంభాషణ చేసే నైపుణ్యాన్ని సంకేత భాష అందిస్తుందని వేళ్ల లేదా చేతి సంజ్ఞల ద్వారా మనసులోని భావాలను వ్యక్తపరచడం గొప్ప విషయం అన్నారు. 2018 సెప్టెంబర్ 23న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మొదటిసారిగా అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవాన్ని నిర్వహించిందని ఈ సంవత్సరం 2025 అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవం యొక్క థీమ్ "సంజ్ఞా భాష హక్కులు లేకుండా మానవ హక్కులు లేవు". అన్నారు. సంజ్ఞా భాషను ఉపయోగించే వారి హక్కును గుర్తించకుండా మరియు మద్దతు ఇవ్వకుండా బధిరుల హక్కులను పూర్తిగా సాధించలేమని ఈ థీమ్ నొక్కి చెబుతుంది అన్నారు. బాధిరుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే ని కోరగా స్థలం & నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో CDPO సౌందర్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, భూపతి, దివా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారి దర్శనం

**- చైతన్య యూత్, హిందూ యువసేన యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ**

**సూర్య ఎల్లారెడ్డి**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం చైతన్య యూత్ , హిందూ యువ సేన ఆధ్వర్యంలో పోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం భవాని మాల ధారులు , భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ అన్నప్రసాద వితరణకు దాతలుగా అర్జున్, సురేష్, ప్రకాష్ వ్యవహరిం చారు. కమిటీ సభ్యులు వీరిని సత్కరించారు. అలాగే, ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.ఐ. దొరగారి రాజారెడ్డిని, ఎస్సై 2 సుబ్రహ్మణ్య చారి నీ ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ ఉత్సవాలు హిందూ సంప్రదాయాలను పరిరక్షిస్తూ, యువతలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు ప్యాలాల(కొండం గారి) రాములు, సంగమేశ్వర్, పప్పు వెంకట్, రమేష్, ప్రభాకర్, శివప్రసాద్, విద్యాసాగర్, నవీన్, అర్జున్ గౌడ్, సాయి, భాను, అర్జున్, ఫణి, కిరణ్, రాహుల్, సూర్య, కపిల్, తరుణ్, సాయిరాజ్, భాస్కర్, మధు, చందు, సంజయ్, ఈశ్వర్, వినీత్, నాగబాబు, సన్నీ, నిహాల్, మాత స్వాములు భక్తులు భారీ సంఖ్యలో హాజరై, ఉత్సవాలను విజయవంతం చేశారు.

## ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో బతుకమ్మ సంబరాలు

**- సిడిపిఓ స్వరూప రాణి**
**- అసిస్టెంట్ సిడిపిఓ ప్రసన్న**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి సిడిపిఓ కార్యాలయం ఆవర ణలో సిడిపిఓ స్వరూప రాణి, అసిస్టె ంట్ సిడిపిఓ ప్రసన్న ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు సూపర్వైజర్లు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు, ఎల్లారెడ్డి మండలంలోని ఆయా గ్రామాల నుండి అంగన్వాడి కార్యక ర్తలు, ఆయాలు, సిడిపిఓ కార్యా లయానికి చేరుకుని బతుకమ్మల ఆటలు ఆడారు కోలలు వేస్తూ పాటలు పాడుతూ ఆనందంగా జరుపుకున్నారు అంగన్వాడి టీచర్లు, అందరూ ఎంతో ఆనందంతో తీరు తీరు పువ్వులతోటి బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటలు ఆడారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, హారతి, లత, ఈశ్వరి, వినోదిని, అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక అత్యవసర ప్రసవ కేసు విజయవంతంగా నిర్వహించబడింది

**సూర్య ఇందూర్**




నిజామాబాద్ జిల్లా, పోతాంగల్ మండలం, కోటగిరి గ్రామానికి చెందిన శ్రీమతి సిమ్రన్ బేగం (వయసు 23 సంవత్సరాలు, మొదటి కాన్పు), భర్త మొహమ్మద్ రసూల్,23-09-2025 ఉదయం 37 వారాలు 4 రోజుల గర్భకాలంలో ప్రసవ వేదనతో,తక్కువ ప్లేట్‌లెట్స్ (15,000 మాత్రమే) కలిగి ఆసుపత్రికి చేరుకున్నారు.వైద్య బృందం సమయానికి జోక్యం చేసుకుని చికిత్స అందించి,ఉదయం 11:58 గంటలకు 2 కిలోల బరువున్న మగ శిశువు సజీవంగా జన్మించాడు. తల్లి ప్రాణాలను కాపాడటానికి 2 యూనిట్ల RDP మరియు 1 యూనిట్ SDP ప్లేట్‌లెట్ ట్రాన్స్‌ఫ్యూషన్ ఇచ్చారు. తరువాతి పరీక్షల్లో ప్లేట్‌లెట్ లెక్క 57,000కి పెరిగింది.ప్రత్యేకంగా హౌస్ సర్జన్ డా.హేమంత్ పేషెంట్ కి ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉండడంతో సరైన సమయంలో రక్తదానం అందించి,తల్లి ప్రాణాలను రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించారు.ఈ విజయవంతమైన కేసులో వైద్య బృందం: డా.లక్ష్మీ ప్రసన్న,ప్రొఫెసర్, డా.హరిక,అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఆశ్రిత, పోస్ట్‌గ్రాడ్యుయేట్, డా.రమ్య, పోస్ట్‌గ్రాడ్యుయేట్,డా.రశ్మిత, పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రస్తుతం తల్లి,శిశువు ఇద్దరూ సురక్షితంగా ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మార్గదర్శ కత్వంలో జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో బతుకమ్మ పండుగలను నిర్వహించడం జరుగుతుంది. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ పండుగలో విద్య, పే అండ్ అకౌంట్స్, స్టేట్ ఆడిట్ మరియు ఇంటర్మీడియట్ విద్యాశాఖల ఉద్యోగులు పువ్వులతో ముస్తాబు చేసిన బతుకమ్మలతో సాంప్రదాయక దుస్తులతో హాజరై బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బతుకమ్మ ఆడి అలరిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్ర దాయంలో బతుకమ్మ పండుగకు విశిష్ట స్థానం ఉందని రాష్ట్ర వ్యాప్తంగా వైభవంగా జరుపుకుంటున్న ఈ బతుకమ్మ పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.



## పట్టణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో పలు వీధుల్లో పలు కాలనీలలో మూడవ రోజు అయిన బతుకమ్మ సంబరాలు చాలా బ్రహ్మాండంగా ఘనంగా వేయించారు. కల్కి నగర్ లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు మూడవ రోజు అయిన బతుకమ్మను ఆడపడుచులు చాలా సంబరంతో బతుకమ్మ ఆటపాట లతో ఆడుతూ పాడుతూ ఘనంగా బతుకమ్మ సంబరాలు ఆడపడుచులు దుర్గామాత మండపాల దగ్గర కలిసిమెలిసి నిర్వహించారు ఈ కార్యక్రమ ంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## 60 ఫీట్ల ఎత్తులో త్రివర్ణ పతాకాం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో బుధ వారం జెండా దించే వేడుక ఘనంగా ప్రారంభమైంది. దసరా రోజు 60 ఫీట్ల ఎత్తైన కర్రపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవే యడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామమంతా పండగ వాతావరణం నెలకొంది. చుట్టుప క్కల ఎక్కడా లేని ప్రత్యేకతగా రాజంపేటలో జెండా పండుగ నిర్వహించడం గత కొంతకాలంగా ఆనవాయితీగా కొనసాగుతోంది. గ్రామ పెద్దలు కాసం రామిరెడ్డి, సాయిబాబా పటేల్‌తో పాటు వివిధ కుల సంఘాల పెద్దలు సహకారంతో ఈ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని పతాకాన్ని ఎగురవేస్తూ దేశభక్తి నినాదాలు చేస్తారు.

## అక్టోబర్ 1 నుంచి జీతాల నుండి ఖర్చులు చేయలేమని హెచ్చరిక

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో గత 21 నెలలుగా పెండింగ్‌లో ఉన్న అడ్మినిస్ట్రేటివ్ బిల్లులు విడుదల చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO)కు MCC సిబ్బంది విజ్ఞప్తి చేశారు. స్టేషనరీ, ప్రింటింగ్ మెటీరియల్, క్యాట్రిడ్జ్‌లు, విద్యుత్, ఇంటర్నెట్, నీటి బిల్లులు వంటి ఖర్చులను CO&AAలు, APOలు, ముఖ్యం గా కం ప్యూటర్ ఆపరేటర్-cum-అకౌంట్స్ అసిస్టెంట్స్ తమ జీతాలనుండి భరిం చారని తెలిపారు. చిన్న జీతాలు కూడా ఆలస్యంగా రావడం వల్ల వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్ 1 నుంచి జీతాలనుండి ఖర్చు చేయలేమని హెచ్చరించి, తక్షణమే బిల్లులు విడుదల చేయాలని కోరారు.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ఉచిత క్యాంప్

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారము స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా ఆల్ స్పెషలిస్ట్ డాక్టర్స్ ఉచిత వైద్యం నిర్వహించినట్లు పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు.స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం గైనకాలజిస్ట్ డా. సుమన్ రెడ్డి, ఫిజీషియన్ డాక్టర్ మనోజనా, చిన్న పిల్లల డాక్టర్ శ్రావణ్, జనరల్ సర్జన్ డాక్టర్ మౌనిక మేడం, ఆప్తోమాలజిస్ట్ డాక్టర్ రమ్య, ఇ ఎన్ టి డాక్టర్ భవ్య శ్రీ, స్కిన్ డాక్టర్ సచిన్ గోయల్, సైకోయట్రిక్స్ డాక్టర్ అంకూర్ శుక్ల, వైద్యం కోసం ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరై వైద్యం నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మోహమ్మద్ మంజూర్, గంగామణి, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఫార్మసిస్ట్ పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఏఎన్ఎం వినోద, మంజులా,చందబి, రజిత, మరియు ఆశాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- పోలీసులు నిజాయితీతో బాధ్యతయుతంగా తమ విధులను నిర్వర్తించాలి - జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల పోలీస్టేషన్ ను " వార్షిక తనిఖీలలో " భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది అందరితో ప్రత్యేకంగా మాట్లాడారు. సిబ్బంది అన్ని విషయాల గురించి తెలియజేశారు. ఎస్పీ ఎస్ఐ, సిఐ, ఏఎస్పి లకు తెలియజేసిన విషయాలు సిబ్బందికి అందరికి తెలిశాయా లేదా అని పరిశీలించినారు. అనతరం పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను మాచారెడ్డి ఎస్సై అనిల్ ని అడిగి తెలుసుకున్నారు.బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల





సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగ న్యాయం చేయాలని సూచించారు. సస్పెక్ట్ ప్రతి కదలికపై నిఘా పెట్టాలని, నేరాల అదుపుకు పటిష్టమైన గస్తీ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా సిబ్బందిని కేటాయించి బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. కేసుల నమోదు, రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు చేసి ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉంచాలని సూచించారు. దేవాలయాలు, ప్రార్థన స్థలాలు, బ్యాంకుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి, మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. డయల్ 100 కాల్స్‌కి వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, ప్రతి సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కామారెడ్డి నుండి సిరిసిల్లకు వెళ్లే స్టేట్ హైవే మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి నివారణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఆదేశించారు. దుర్గా నవరాత్రి సందర్భంగా అవాంచనీయ, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, పోలీసు బందోబస్తు మరియు నైట్ పేట్రోలింగ్‌ను మరింత పెంచాలని సూచించారు. విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్లు తమ గ్రామాలను తరచూ సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు కలిగి నేరాల నివారణకు చురుగ్గా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని, విధుల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. అలాగే సైబర్ నేరాలను అరికట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు సైబర్ సేఫ్టీపై సూచనలు ఇవ్వాలని, ప్రత్యేకంగా యువతలో సైబర్ అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, మాచారెడ్డి ఎస్‌హెచ్ఓ యస్ అనిల్ మరియు పోలీసుసిబ్బంది తదితరులు ఉన్నారు.

## ట్రెక్కింగ్ క్యాంప్'కు నిజామాబాద్ ఎన్.సి.సి. క్యాడెట్స్

**సూర్య ఇందూర్**



సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహించే ఎన్.సి.సి.జాతీయ స్థాయి ఏపీ ట్రెక్కింగ్ -I క్యాంప్'లో నిజామాబాద్ గ్రూప్ నుండి 51 మంది ఎన్.సి.సి. క్యాడెట్స్ పాల్గొంటున్నారు. దీనిలో ఎన్.సి.సి. 12 తెలంగాణ బెటాలియన్ నిజామాబాద్ నుండి 08 ఎస్.డి. 06 జె.డి. క్యాడెట్స్ తో పాటు, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం రామస్వామి పాల్గొంటున్నారని, కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ తెలియజేశారు.ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ.. ట్రెక్కింగ్,అడ్వెంచర్ వంటి జాతీయ క్యాంపులు వివిధ ప్రాంతాలలో చేయడం వల్ల క్యాడెట్స్ లో జాతీయత భావం పెరుగుతుంది.ప్రకృతిని, పరిస్థితులను అర్థం చేసుకుంటారు.ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. క్యాడెట్స్'ను సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో జె.సి.వో.లు,ఎన్.సి.వో.లు మంచి శిక్షణను అందిస్తున్నారని అభినందించారు. ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి మాట్లాడుతూ...ఇటువంటి నేషనల్ క్యాంప్స్ వల్ల ఎన్.సి.సి. విద్యార్థులకు శారీరక, మానసిక ధృడత్వం కలుగుతు ంది.కష్టాలను ఎదుర్కొనే సామర్థ్యం, పట్టుదల ఆత్మవిశ్వాసం,జట్టు స్ఫూర్తి,నాయకత్వ లక్షణాలతో పాటు, ప్రకృతితో మమేకమవ్వడంతో పర్యావరణ పరిరక్షణపై క్యాడెట్స్ కు చక్కటి అవగాహన పెరుగుతుంద న్నారు. ఎన్సిసి కార్యాలయ ఉద్యోగులు,వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, పాఠశాలల, ఉపాధ్యాయులు ఎన్.సి.సి. విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## దుర్గామాత మండపాలకు చీరల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**

దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పంపించిన పట్టు చీరలను బుధవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండప నిర్వాహకులకు పట్టు చీరను అందజేశారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు మాట్లా డుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దుర్గామాతకు పట్టుచీ రను బహుకరించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ అధ్యక్షుడు సింగిరెడ్డి విలాస్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, బిజెపి నాయకులు, గ్రామ పెద్దలు,ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మెడికల్ సీటు సాధించిన ధన్నూర్ విద్యార్థి

**- ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యభ్యాసం**

**సూర్య నిజాంసాగర్**



మద్నూర్ మండలంలోని ధన్నూర్ గ్రామానికి చెందిన ఈబ్బత్వార్ నవీన్ కుమార్ అనే విద్యార్థి వరంగల్ జిల్లాలో ని నర్సంపేట్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మెడికల్ సీటును సాధించాడు. మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్ లో అద్భుత విజయం సాధించాడు. పేద కుటుంబం నుండి వచ్చిన నవీన్ కుమార్ ప్రాథమిక విద్యను 1 నుండి 4 వ తరగతి వరకు యుపిఎస్ ధన్నూర్ పాఠశాలలో విద్యను అభ్యసించాడు.అనంతరం 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు టీఎస్ డబ్ల్యూ ఆర్ ఐ ఈ ఎస్ (గురుకులం)ఎల్లారెడ్డి లో చదివి తన ప్రతిభను చాటుకున్నాడు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకొని మెడికల్ సీటును సాధించిన నవీన్ కుమార్ ను గ్రామస్తులు, విద్యను బోధించిన ఉపాధ్యాయులు అభినందించారు. నవీన్ కుమార్ తండ్రి బాలిరాం వ్యవసాయం చేసుకుంటూ కుమారున్ని చదివించాడు. తల్లి చిన్న వయసులోనే చనిపోవడంతో తండ్రి ఇచ్చిన ధైర్యం, అన్న ప్రవీణ్ ఇచ్చిన సహకారం తో ముందుకు సాగిన ఆయన, పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించి మెడికల్ సీటు సాధించిన నవీన్ కుమార్ మట్టిలో మాణిక్యంలా మెరిశాడు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్యాబోధన కొనసాగుతుందడానికి ఈయనే నిదర్శనం.గ్రామీణ నేపథ్యం, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి, కష్టపడి చదివి మెడికల్ సీటు సాధించిన ఈ విజయంతో నవీన్ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రేరణగా నిలిచాడు.

## బతుకమ్మ చీరలు అందించాలి

**సూర్య,భీమ్‌గల్**

18 సంవత్సరాలు నిండిన యువతు లకు, మహిళా సంఘాలలో లేని మహిళలకు, వృద్ధులకు, వితంతువు లకు, ఒంటరి మహిళలకు బతుకమ్మ చీరలు అందించాలని సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి మహిళలందరికి చీరల పంపిణి చెయ్యాలని పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ కి వినవించడం జరిగిందనీ బాల్కొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సేపూర్ చరణ్ గౌడ్ అన్నారు.బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి బతుక మ్మ చీరలను అందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి బోజ గౌడ్ మాజీ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ వాకా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ మెన్స్ వేర్ ను ప్రారంభించిన నూడా ఛైర్మెన్ కేశ వేణు

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలోని చంద్ర శేఖర్ కాలనీ బై పాస్ రోడ్ లో బుధవారం శ్రీ లక్ష్మి నరసింహ మెన్స్ వేర్ దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన నూడా ఛైర్మెన్ కేశ వేణు.ఛైర్మెన్ మాట్లాడుతూ...దసరా పండుగ సందర్భంగా హెూల్ సేల్ రేట్ లకే మెన్స్ వేర్ దుకాణాన్ని సతీష్ పెట్టడం చాన సంతోషమైన విషయమని నగర ప్రజలు స్వాదినియోగం చేసుకోవాలన్నారు.

## పిట్లం విద్యార్థి యాసీన్‌కి మెడికల్ సీటు

**సూర్య పిట్లం**



పిట్లంకు చెందిన సయ్యద్ కలీం కుమారుడు సయ్యద్ యాసీన్ ప్రతిష్టాత్మక నీట్ పరీక్షలో 464 మార్కులు సాధించి మెడికల్ సీటు సాధించాడు. రాష్ట్రస్థాయిలో 1,396వ ర్యాంక్ సాధించిన యాసీన్‌కు కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు కేటాయించబడింది. చిన్నతనం నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ వచ్చిన యాసీన్, డాక్టర్ కావాలన్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి కఠినంగా శ్రమించాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

## మత్స్యకారులు బతుకమ్మలు వదిలే సమయంలో చెరువుల వద్ద ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మత్స్యకారులు బతుకమ్మలు వదిలేకుంటలో చెరువుల వద్ద కాపలా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ సంబరాలు ఈ నెల 21-09-2025 నుంచి 30 వరకు ప్రతి గ్రామములో నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బతుకమ్మ ఆడే మహిళలకు పిల్లలకు ఎటువంటి ప్రమాదం జరుగకుండా ప్రతి రోజు సాయంత్రం ప్రతి సంఘానికి 5 లేదా 10 మంది స్థానిక గ్రామ కార్యదర్శితో సమన్వయం చేసుకోవాలని అన్నారు. బతుకమ్మలు విడుచే చెరువుల దగ్గర ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## దాబాలలో మద్యం అమ్మడం, సిట్టింగులు నిర్వహించడం చట్టరీత్యా నేరం

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో బిచ్కుంద మండలంలో పత్లాపూర్ గ్రామ శివారులో గల 36 దాబాలపత్లాపూర్ యజమాని గంగాధర్ గత నెల 26న ఎటువంటి అనుమతి లేకుండా తన దాబాలో మద్యం విక్రయాలు నిర్వహించడం వల్ల పోలీసులు దాడి దాడి చేసి కేసు నమోదు చేసి బిచ్కుంద ఎమ్మార్వో ముందు హాజరు పరిచి 50 వేల రూపాయలకు ఒక సంవత్సరం కాలానికి బైండోవర్ చేయడమైనదని తెలిపారు. ఈనెల 22న అదే దాబాలో అక్రమ సిట్టింగ్ నిర్వహించగా పోలీసులు దాడి చేసి పట్టుకోవడం జరిగింది వారిని బైండోవర్ను అతిక్రమించినందుకు బిచ్కుంద ఎస్సై, దాబా యజమాని గంగాధర్ ను బిచ్కుంద ఎమ్మార్వో ముందు బైండ్ ఓవర్ చేసి 50 వేల రూపాయలు జరిమానా విధించడం అయినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ధాబా యజమానులు వారి దాబాలలో మద్యం విక్రయాలు సిటింగ్లు వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒకసారి బైండ్ ఓవర్ చేసిన తర్వాత మళ్లీ ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే జరిమానాలు తో పాటు కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీఒకసారి బైండ్ ఓవర్ చేసిన తర్వాత మళ్లీ ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే జరిమానాలు తో పాటు కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.